కోడింగ్ అండ్ డీ కోడింగ్-4

ఈ మోడల్‌లో రెండు, మూడు లేదా నాలుగు ఇంగ్లీషు వాక్యాలు ఇస్తారు. వాటిని సమానార్థకంగా కోడ్ భాషలో వాక్యాలు ఇస్తారు. తర్వాత ఇంగ్లీష్ వాక్యాలలోని ఏదో ఒక పదాన్ని, కోడ్ భాషలో దేనితో సూచిస్తారు అని ప్రశ్న అడుగుతారు.

ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఇంగ్లీష్ వాక్య నిర్మాణం, కోడ్ భాష వాక్య నిర్మాణం ఒకే విధంగా ఉండదు. ఇంగ్లీష్‌లోని మొదటి పదాన్ని, కోడ్‌లోని మొదటి పదంగా భావించ రాదు. ఇక్కడ అడిగిన పదం, ఏయే వాక్యాలలో కామన్‌గా వచ్చిందో చూసి, ఆ వాక్యాలకు సంబం ధించిన కోడ్ వాక్యాలలో కామన్‌గా ఉన్న పదాన్ని తీసుకోవాలి.

ఉదాహరణలు

1. ఒక ప్రత్యేకమైన కోడ్ భాషలో `Ra We Pa' అంటే `He is coming' ; `Pa Ta Me' అంటే `She is eating' అయితే ఆ కోడ్ భాషలో `is' ను ఏ పదంతో సూచిస్తాం?

   a) Ra b) We
   c) Pa d) Me

   సమాధానం : "c"

   `is' అనే పదం రెండు ఇంగ్లీష్ వాక్యాలలో కామన్‌గా వచ్చింది. ఈ రెండు వాక్యాలలో కూడా `is' మినహా వేరే ఏ పదం కూడా కామన్‌గా లేదు. కాబట్టి `is' కు సంబంధించిన కోడ్ కూడా ఆ రెండు కోడ్ వాక్యాలలో ఉంటుంది.

   రెండు కోడ్ వాక్యాలలో కామన్‌గా వచ్చిన పదం `Pa'. కాబట్టి `is' ను ఆ కోడ్ భాషలో `Pa' చే సూచిస్తాం.

2. ఒక ప్రత్యేకమైన కోడ్ భాషలో `ni tim si' అంటే `how are you?' ; `ble ni si' అంటే

`where are you?' అయితే ఆ కోడ్ భాషలో `where' అనే పదాన్ని దేనితో సూచిస్తాం?

a) ble b) ni
c) si d) tim

సమాధానం : "a"

`where' అనే పదం రెండో వాక్యంలో ఉంది. రెండో వాక్యంలోని `where' మినహా మిగతా అన్ని పదాలు మొదటి వాక్యంలో ఉన్నాయి. కాబట్టి `where'కు సంబంధించిన కోడ్ రెండో కోడ్ వాక్యంలో ఉండాలి. అది మినహా మిగతా పదాలు అన్నీ మొదటి వాక్యంలో ఉంటాయి.

మొదటి వాక్యంలో లేకుండా కేవలం రెండో వాక్యంలో ఉన్న పదం `ble'. కాబట్టి `where' ను `ble' సూచిస్తుంది.

3. ఒక ప్రత్యేకమైన కోడ్ భాషలో

`tee see pee' అంటే `Drink fruit juice'

`see kee lee' అంటే `Juice is sweet'

`lee ree mee' అంటే `He is intelligent'

అయితే ఈ కోడ్ భాషలో `Sweet'ను ఏ పదంతో సూచిస్తాం?

a) see b) kee
c) lee d) pee

సమాధానం : "b"

మొదటి, రెండో వాక్యాలలో కామన్‌గా ఉన్న పదం `Juice'. అదే విధంగా కామన్‌గా ఉన్న కోడ్ `see' కాబట్టి `Juice' ను `see' తో సూచిస్తాం.

రెండో, మూడో వాక్యాలలో కామన్‌గా ఉన్న పదం `is'. అదేవిధంగా కామన్‌గా ఉన్న కోడ్ `lee'. కాబట్టి `is' ను `lee' తో సూచిస్తాం.

రెండవ వాక్యంలోని `juice' ను `see' ను `is' ను `lee' తో సూచిస్తాం.

4. ఒక ప్రత్యేకమైన కోడ్ భాషలో

`bi nie pie' అంటే `some good jokes'

`nie bat lik' అంటే `some real stories'

`pie lik tol' అంటే `many good stories'

అయితే అదే కోడ్ భాషలో `Jokes' అనే పదాన్ని దేనితో సూచిస్తారు?

a) bi b) nie

c) pie d) చెప్పలేం

సమాధానం : "a"

మొదటి, రెండో వాక్యాలలో కామన్‌గా ఉన్న పదం `some', కామన్‌గా ఉన్న కోడ్ `nie' అంటే `some' ను `nie' అనే కోడ్‌తో సూచిస్తాం.

మొదటి, మూడో వాక్యాలలో కామన్‌గా ఉన్న పదం `good'. కామన్‌గా ఉన్న కోడ్ `pie'.

కాబట్టి మొదటి వాక్యంలోని `some' ను `nie' తో, `good' ను `pie' తో సూచిస్తే మిగిలిన పదం `jokes' ను `bi' తో సూచిస్తాం.

5. ఒక ప్రత్యేకమైన కోడ్ భాషలో '247' అంటే `spread red carpet', '256' అంటే `dust one carpet', '236' అంటే `one red carpet', అయితే ఆ కోడ్ భాషలో `dust' ను దేనితో సూచిస్తాం?

a) 2 b) 3
c) 5 d) 6

సమాధానం : "c"

మొదటి, రెండో వాక్యాలలో కామన్‌గా ఉన్న పదం `carpet', కామన్‌గా ఉన్న కోడ్ `2', `carpet' ను `2' తో సూచిస్తాం.

రెండో, మూడో వాక్యాలలో కామన్‌గా ఉన్న పదాలు `one carpet'; కామన్‌గా ఉన్న కోడ్‌లు 2,

6; `carpet code' '2' అని తెలుసు కాబట్టి `one code' '6' అవుతుంది.

'dust one carpet' లో మిగిలిన పదం `dust'. కాబట్టి `dust' కోడ్ '5' అవుతుంది.

6. ఒక కోడ్ భాషలో '479' అంటే `fruit is sweet', 248 అంటే `very sweet voice', 637 అంటే `eat fruit daily'. అయితే ఆ కోడ్ భాషలో is ను దేనితో సూచిస్తారు?

a) 7 b) 9

c) 4 d) చెప్పలేం

సమాధానం : "b"

మొదటి, రెండో వాక్యాలలో కామన్‌గా ఉన్న పదం `sweet', కామన్‌గా ఉన్న కోడ్ '4' కాబట్టి `sweet' ను 4 తో సూచిస్తాం.

మొదటి, మూడో వాక్యాలలో కామన్ ఉన్న పదం 'fruit', కామన్‌గా ఉన్న కోడ్ 7, కాబట్టి sweet ను '7' తో సూచిస్తాం.

మొదటి వాక్యంలో మిగిలిన పదం `is', కాబట్టి is ను '9' తో సూచిస్తాం.

7. ఒక ప్రత్యేకమైన కోడ్ భాషలో '256' అంటే `red colour chalk'. '589' అంటే `green colour flower', 245 అంటే `white colour chalk' అయితే అదే కోడ్ భాషలో `white' ను ఏ అంకెచే సూచిస్తాం.

a) 2 b) 4

c) 5 d) 6

సమాధానం : "b"

మూడో వాక్యంలో white మినహా మిగతా అన్ని పదాలు మొదటి వాక్యంలో ఉన్నాయి. కాబట్టి `white'కు సంబంధించిన కోడ్ మినహా మిగతా అన్ని కోడ్‌లూ మొదటి దానిలో ఉంటాయి. మూడో వాక్యం కోడ్ 245 లో 2, 5 లు మొదటి కోడ్‌లో ఉన్నాయి. కాబట్టి `white' కోడ్ '4' అవుతుంది.

8. ఒక ప్రత్యేకమైన కోడ్ భాషలో '157' అంటే `mother always affectionate', '619' అంటే

`always fortunate future', '952' అంటే `mother very fortunate' అయితే ఆ కోడ్ భాషలో `future' ను ఏ కోడ్ నెం. సూచిస్తాం?

a) 9 b) 6

c) 1 d) చెప్పలేం

సమాధానం : "b"

మొదటి, రెండో వాక్యంలో కామన్‌గా ఉన్న పదం `always', కామన్‌గా ఉన్న కోడ్ '1' కాబట్టి `always' ను '1' తో సూచిస్తాం. రెండో, మూడో వాక్యాలలో కామన్‌గా ఉన్న పదం `fortunate', కామన్‌గా ఉన్న కోడ్ 9.

రెండో వాక్యం `always fortunate future' లో `always code' '1' గా, `fortunate' కోడ్ '9' అని తెలిసింది. కాబట్టి మిగిలిన `future' కోడ్ '6' అవుతుంది.

9. ఒక ప్రత్యేకమైన కోడ్ భాషలో '268' అంటే `equality and prosperity', '839' అంటే `prosperity nasty position' '361' అంటే `equality respected position' అయితే కోడ్ '2' ఏ పదాన్ని సూచిస్తుంది.

a) respected b) and

c) prosperity d) equality

సమాధానం : "b"

మొదటి కోడ్ '268' లో '2' మినహా 6,8 లు మూడో, రెండో వాక్యాలలో వచ్చాయి. కాబట్టి '2' మినహా 6, 8 ల అసలు పదాలు మూడో, రెండో వాక్యాలలో వస్తాయి. మొదటి వాక్యంలో ఉండి, మూడో, రెండో వాక్యాలలో లేని పదం `and' కాబట్టి కోడ్ '2' ను and సూచిస్తుంది.

10. ఒక ప్రత్యేకమైన కోడ్ భాషలో '253' అంటే `books are old'. '546' అంటే `man is old', '378' అంటే `buy good books'. ఆ కోడ్ భాషలో are ను దేనితో సూచిస్తారు.

a) 2 b) 4

c) 5 d) 6

సమాధానం : "a"

`books are old' లోని `are' మినహా మిగతా రెండు పదాలు రెండో, మూడో వాక్యాలలో వచ్చాయి. అదే విధంగా దీని కోడ్ 253 లో '2' మినహా 5, 3 లు మిగతా రెండు వాక్యాలలో వచ్చాయి కావున `are' కోడ్ '2' అవుతుంది.